PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :159 | పేజీలు : 8 | వెల రూ.5 | గురువారం. 25.06.2026

ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh

WANTED
ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
prabhathasuryudueditor@gmail.com
https://youtube.com/@PrabhathaSuryuduNews
70326 93467
WANTED REPORTERS



# ఎమ్మెల్యేలపై.. రేవంత్‌రెడ్డి ఫైర్

## జూమ్ మీటింగ్‌లో కడిగేసిన సీఎం

సర్ విషయంలో సీరియస్‌గా లేకపోవడం పట్ల పలువురు ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా వినడం లేదని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ నేతలతో ముఖ్యమంత్రి బుధవారం జూమ్ మీటింగ్ నిర్వహించారు. జూమ్ మీటింగ్.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి, ఏఐసీసీ ఇన్ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావం త్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజక వర్గ ఇన్ఛార్జులు పాల్గొన్నారు.ఈ అంశంపై నేతల కు దిశానిర్దేశం చేశారు. సర్ తో బీజేపీ కుట్ర చేస్తోందని అప్రమత్తంగా లేకపోతే ఇబ్బందులు తప్పవన్నారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గంలోనే ఉంటూ మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. తనకి ఒక నియోజకవర్గం కేటాయిస్తే వెళ్లి పనిచేస్తానని ఈ సందర్భంగా సీఎం అన్నారు.

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు

- ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై నిర్లక్ష్యంపై మండిపాటు
- అవసరమైతే ఎమ్మెల్యేలను మార్చి వేస్తానంటూ వార్నింగ్
- ఏ స్థాయి నాయకుడైన సర్ ప్రక్రియలో పాల్గొనాల్సిందేనని ఆదేశం



### సర్‌పై సీఎం సీరియస్ ఫోకస్

తెలంగాణలో గురువారం నుంచి ప్రతిష్టాత్మక ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. భవిష్యత్తు ఎన్నికలకు అత్యంత కీలకమైన ఈ ఓటర్ల జాబితా సవరణపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ఈ ప్రక్రియను అ త్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిం చేలా, ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా ఉండేలా పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తోంది.

### పనిచేయకపోతే ఇన్‌చార్జి మంత్రులనూ మార్చేస్తాం..

ఎమ్మెల్యేలు తీరు మారితే ఒకే అని.. వారం రోజుల్లో తీరు మారకపోతే ఎమ్మెల్యేల స్థానంలో యాక్టివ్‌గా ఉన్న మరోవ్యక్తిని ఇన్‌చార్జిగా నియమిస్తామని సీఎం స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేయని వాళ్లు అవసరం లేదని తేల్చిచెప్పారు. స ర్ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. పార్టీలో ఏ పదవిలో ఉన్నా సర్ విషయంలో గ్రౌండ్ లెవల్‌కు వెళ్లి పనిచేయాల్సిందే అని స్పష్టం చేశారు. 'ఎవరె వరు పని చేయడం లేదో నా దగ్గర రిపోర్ట్ ఉంది. పద్ధతి మార్చుకోకపోతే వచ్చే మీటింగ్‌లో పేర్లు చెప్పాల్సి వస్తుంది. పేర్లు చెప్పించుకునే పరిస్థితి తెచ్చుకోవద్దు' అని అన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులు కూడా బాధ్యత తీసుకోవాలని.. పనిచేయక పోతే ఇన్‌ఛార్జి మంత్రులను కూడా మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

### ఎమ్మెల్యేలపై పీసీసీ చీఫ్ కూడా..

జూమ్ సమావేశంలో పాల్గొన్న పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఈ ప్రక్రియలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న ఎమ్మెల్యేలపై ఫైర్ అయ్యారు. ఈ విషయంలో చాలా మంది ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికైనా తీరు మారాలని సూచించారు. ప్రతి ఓటునూ కాపాడుకోవాలని ఆదేశించారు. లౌకిక వాదుల ఓట్ల తొలగింపు కుట్ర జరుగుతోందన్నారు. గద్వాల, మల్కాజిగిరి, భువన గిరి, నిజామాబాద్‌లో వీక్‌గా ఉన్నామని చెప్పారు. మెజారిటీ ఎమ్మెల్యేలు ఈ కార్య క్రమాలకు దూరంగా ఉండడం సబబు కాదని మహేష్ గౌడ్ పేర్కొన్నారు.

### ఓటు అనేది ప్రతి మనిషికి సోషల్ స్టేటస్: మీనాక్షి

ఓటు హక్కు రాజకీయాల కోసం మాత్రమే కాదని మీనాక్షి నటరాజన్ అన్నారు. జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. మనిషికి ఆక్సిజన్ ఎంత అవసరమో ఓటు హక్కు అంతే అవసరమన్నారు. ఓటు అనేది ప్రతి మనిషికి సోషల్ స్టేటస్ అని చెప్పుకొచ్చారు. ఎంతో కష్టపడితే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఓటు హక్కు వచ్చిందని తెలిపారు. ఓటు హక్కును కాపాడవలసిన బాధ్యత అందరిది అని మీనాక్షి నటరాజన్ వెల్లడించారు. జూమ్ మీటింగ్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్లమెంట్, అసెంబ్లీ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

### ఆ నలుగురివి మాయమాటలు..

## ప్రజలు నమ్మొద్దు: భట్టి విక్రమార్క



ఖమ్మం, జూన్ 24 ప్రభాత సూర్యుడుకాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉ పముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాలలోనే కుంగిపోయిందని భట్టి విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తోందన్నారు. తండ్రి, కొడుకు, అల్లుడు, కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారని.. ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుతూ వచ్చామని తెలిపారు. కోటి పది లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుపేదలకు 22 వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా కింద వేలకోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. మహిళల ఉచిత బస్సుకు 13వేల కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'సర్' ప్రమాదకరమైందని అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. పోలింగ్ సిబ్బందికి సమగ్రమైన సమాచారం అందించాలన్నారు. జూన్ 30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

**రైతులను ఆదుకోవడంలో గత ప్రభుత్వం విఫలం: తుమ్మల**

రెండున్నర సంవత్సరాల కాలంలో రైతు భరోసాకు 36 వేల కోట్ల రూపాయలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.

## తుంగభద్ర జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టే కుట్రలు వెంటనే విరమించాలి: హరీశ్ రావు



హైదరాబాద్, జూన్ 24 ప్రభాత సూర్యుడు తుంగభద్ర జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టే కుట్రలను తక్షణమే విరమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి టి. హరీశ్ రావు స్పష్టం చేశారు. తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు ఆయన సూచించారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను హరీశ్ రావు విడుదల చేశారు.'సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అతిపెద్ద అన్యాయాల్లో నీళ్ల దోపిడీ ఒకటి. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను దశాబ్దాల పాటు దోచుకోవడంతో లక్షల ఎకరాలు బీడు భూములుగా మారాయి. ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం గోదావరి, కృష్ణా జలాలను తెలంగాణ భూములకు మళ్లించి కరవును పారద్రోలి, పాలమూరు వంటి వలసల జిల్లాలను పచ్చని పంటలతో కళకళలాడేలా చేసింది'.'అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ జల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యతను విస్మరించి, రాష్ట్ర ప్రయోజనాలను పక్క రాష్ట్రాల వద్ద తాకట్టు పెట్టే ప్రమాదకరమైన విధానాలను అవలంబిస్తోంది. నదుల అనుసంధానం పేరుతో గోదావరి జలాలను తమ రాష్ట్రానికి మళ్లించే ప్రయత్నం చేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తి సహకారం అందిస్తున్న మీరు, ఇప్పుడు తుంగభద్రపై కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న అక్రమ ప్రాజెక్టుల విషయంలో కూడా అదే ద్రోహ బుద్ధితో వ్యవహరిస్తున్నారు'.'పాలమూరు బిడ్డనని చెప్పుకునే మీరు, అదే ప్రాంతంలోని రైతాంగం భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడం ఎంత వరకు సమంజసం? కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు కర్ణాటక నుంచి ఎన్‌వోసీ తెస్తున్నాం అనే సాకు చెప్పి, తెలంగాణ జల హక్కులను బేరసారాల అంశంగా మార్చారా? తుంగభద్రపై కర్ణాటక నిర్మిస్తున్న కురిడి, చిక్కాలపర్వి, చిక్కాలమంచి బ్రిడ్జ్-కమ్-బరాజ్‌లకు మీ ప్రభుత్వం సమ్మతి తెలిపిందా? 2025 జులై 18న కొడంగల్ లిఫ్ట్‌కు కర్ణాటక ఎన్‌వోసీ ఇవ్వడం వెనుక జరిగిన మతలబు ఏమిటి? ఏడాది కాలంగా కర్ణాటక అక్రమ నిర్మాణాలపై అభ్యంతరం చెప్పలేదంటే పరోక్షంగా వాటికి మీరు అనుమతించినట్లేనా? తెలంగాణ నీటిని కర్ణాటకకు తాకట్టు పెట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారు?

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో కీలక ఘట్టం.. భూసేకరణ ప్రక్రియ షురూ



వికారాబాద్ జిల్లా, జూన్ 24ప్రభాత సూర్యుడు : రాష్ట్రంలోని ప్రతిష్టాత్మకమైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కీలక ముందడుగు పడింది. ఈ పథకంలో భాగంగా నిర్మించనున్న లక్ష్మీదేవిపల్లి బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌కు అవసరమైన భూసేకరణ ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. సయ్యద్‌పల్లి పరిసర ప్రాంతాల్లో భూములను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి భూసేకరణ, సర్వే ప్రక్రియ, ముంపు ప్రాంతాల గుర్తింపు తదితర అంశాలపై ప్రజాప్రతినిధులు సమీక్ష నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం దాదాపు 2,919 ఎకరాల భూమి అవసరమవుతుందని అధికారులు తేల్చారు. ఈ మేరకు భూసేకరణ పనులను వేగవంతం చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ముమ్మరంగా కసరత్తు చేయనున్నారు. 2.80 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించనున్న లక్ష్మీదేవిపల్లి బ్యాలన్సింగ్ రిజర్వాయర్.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కీలక భాగంగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే దక్షిణ తెలంగాణలోని దాదాపు 4.97 లక్షల హెక్టార్ల భూములకు సాగునీరు అందనుంది.

# ఆశ్రమ పాఠశాలల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు: జిల్లా కలెక్టర్ అంకిత్

**24 గంటల్లో పూర్తిస్థాయిలో పరిశుభ్రత చర్యలు చేపట్టాలి**
**కంప్యూటర్ ఇన్‌స్పెక్టర్ కాంట్రాక్ట్ రద్దుకు ఆదేశం; హాస్టల్ వార్డెన్‌కు మెమో**
**ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి**







అశ్వాపురం, జూన్ 25 ప్రభాత సూర్యుడుగిరిజన ఆశ్రమ గురుకుల పాఠశాలల్లో పరిశుభ్రత, నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను హెచ్చరించారు. అశ్వాపురం మండలంలో బుధవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించి, పాఠశాలలను మరియు ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి గొందిగూడెం గిరిజన ఆశ్రమ గురుకుల బాలుర పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంప్యూటర్ ల్యాబ్ దుస్థితిపై కలెక్టర్ ఆగ్రహంపాఠశాల పర్యటనలో భాగంగా కంప్యూటర్ ల్యాబ్, తరగతి గదులు, వసతి గృహాలు, వంటశాలను కలెక్టర్ పరిశీలించారు. కంప్యూటర్లు దుమ్ము, ధూళితో అపరిశుభ్రంగా ఉండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు."నాలుగు నెలల క్రితమే దీనిపై సూచనలు చేసినా పరిస్థితి మారకపోవడం దారుణం. లక్షలాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను సక్రమంగా నిర్వహించకపోవడం బాధాకరం.''ఈ విషయంపై సంబంధిత సీటీవోతో ఫోన్లో మాట్లాడి, విధుల్లో నిర్లక్ష్యం వహించిన కంప్యూటర్ ఇన్‌స్పెక్టర్ కాంట్రాక్టును తక్షణమే రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పాటించని వార్డెన్‌కు మెమోప్రధానోపాధ్యాయుని గది మినహా పాఠశాలలోని మిగతా అన్ని ప్రాంతాల్లో పరిశుభ్రత లోపించిందని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సిద్ధం చేసిన భోజనాన్ని పరిశీలించగా, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం వడ్డించడం లేదని గుర్తించారు. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా మెనూ కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేస్తూ, పరిశుభ్రత లోపాలు, మెనూ ఉల్లంఘనపై హాస్టల్ వార్డెన్‌కు మెమో జారీ చేయాలని ఆదేశించారు. రాబోయే 24 గంటల్లో పాఠశాల ఆవరణ అంతటా పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కొత్తూరు పాఠశాల సందర్శనఅనంతరం కొత్తూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థులతో ముచ్చటించి విద్యాభ్యాసం, మధ్యాహ్న భోజన నాణ్యతపై ఆరా తీశారు. యాప్ ద్వారా విద్యార్థుల హాజరు నమోదును పరిశీలించి, ప్రతిరోజూ హాజరును సక్రమంగా నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించడం అందరి బాధ్యతన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా సాగాలిఅశ్వాపురం మండలం ఎలకలగూడెం గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఇంటింటికీ వెళ్లి యాప్ ద్వారా వివరాల నమోదు, దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. అర్హత కలిగిన ఏ ఒక్క కుటుంబం కూడా సర్వేకు దూరం కాకూడదు. ఖచ్చితత్వం: యాప్‌లో నమోదు చేసే వివరాలు ఖచ్చితంగా ఉండాలి, సమాచారాన్ని ఎప్పటికప్పుడు ధృవీకరించాలి. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన

సింగరేణి జూన్ 24 ప్రభాత సూర్యుడు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండడంతో పాటు ఇతరులను కూడా అప్రమత్తం చేయాలని కారేపల్లి ఎస్సై గోపి సూచించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామంలోని పాఠశాలలో మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు అవగాహన కల్పించి,ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం వ్యక్తి గత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, విని యోగంపై ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి, ఉజ్వల భవిష్యత్తుకు విద్య పునాది అని, చదువుపై దృష్టి పెట్టడం ద్వారా నైపుణ్యాలు పెంపొందడమే కాక, సమాజంలో మంచి గుర్తింపు, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఏకాగ్రత, క్రమశిక్షణతో చదవడం విజయానికి మార్గమని సూచించారు.



# సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన

**రాయదుర్గం పోలీసుల ఆధ్వర్యంలో సత్వ నాలెడ్జ్ సిటీలో ప్రత్యేక కార్యక్రమం -- 'మత్తు వద్దు... మంచి భవిష్యత్తు ముద్దు!' సందేశం**





సైదాబాద్ కమిషనరేట్ జూన్ 24 ప్రభాత సూర్యుడు అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా రాయదుర్గం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సత్వ నాలెడ్జ్ సిటీ లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాఫ్ట్‌వేర్ సంస్థలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది ఐటీ ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రితిరాజ్, కూకట్‌పల్లి డీసీపీ, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా మరియు సమాజంపై ఏర్పడే దుష్పరిణామాలను వివరించారు.

యువత ముఖ్యంగా మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని ఆయన సూచించారు. సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా "మత్తు వద్దు... మంచి భవిష్యత్తు ముద్దు!" అనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తూ మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక సమస్యలపై పాల్గొన్న వారికి వివరించారు. కార్యక్రమంలో మాదాపూర్ ఏసీపీ సి. హెచ్. శ్రీధర్, రాయదుర్గం పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో సి. హెచ్. వెంకన్న, డీఐ భూపతి, పోలీసు సిబ్బంది, ఐటీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహణ**



ఖమ్మం, జూన్ 24 ప్రభాత సూర్యుడు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై మీడియా ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జిల్లా కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన ముందస్తు ఏర్పాట్లు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వోలు) శిక్షణలు నిర్వహించడంతో పాటు అవసరమైన పత్రాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. జూన్ 25, 2026 నుంచి జూలై 24, 2026 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారంలు రెండు అందజేస్తారని తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం నింపి తిరిగి ఒక ఫారం బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. ప్రతి ఇంటిని బీఎల్‌వోలు మూడు సార్లు సందర్శిస్తారని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు మీడియా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఓటర్లు ఇంటి వద్ద అందుబాటులో ఉండి వివరాలను సక్రమంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. బీఎల్‌వోలు, బీఎల్ఏలు ఓటర్లకు ఫారాలు నింపడంలో సహాయపడతారని, ఇంటింటి సర్వే సమయంలో బీఎల్ఏలు బీఎల్‌వోలతో కలిసి వెళ్లవచ్చని తెలిపారు. బీఎల్‌వోలకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు అందించగా, బీఎల్ఏలు తమ రాజకీయ పార్టీలు జారీ చేసిన గుర్తింపు కార్డులను కలిగి ఉండాలని సూచించారు. విదేశాల్లో, ఇతర నగరాల్లో ఉద్యోగాలు చేస్తున్న వారు, సైన్యంలో విధులు నిర్వహిస్తున్న ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించవచ్చని, లేదా వారి కుటుంబ సభ్యులు సంబంధిత బీఎల్‌వోకు వివరాలు అందించవచ్చని తెలిపారు. జూలై 31న ముసాయిదా ఎస్ఐఆర్ ఓటరు జాబితా విడుదల చేస్తామని, ఓటరు పేరు లేకపోవడం లేదా ఇతర అభ్యంతరాలపై ఆగస్టు 30, 2026 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అందిన అన్ని అభ్యంతరాలను సెప్టెంబర్ 28, 2026 నాటికి పరిష్కరించి అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని వెల్లడించారు. ఎన్యూమరేషన్ ఫారాలు ఎలా నింపాలో వివరించే ట్యుటోరియల్ వీడియోలను సిద్ధం చేశామని, ఫారాలతో పాటు వివరణాత్మక కరపత్రాలను కూడా అందజేస్తామని తెలిపారు. మ్యాపింగ్ పూర్తయిన ఓటర్లు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించాలని స్పష్టం చేశారు. మ్యాపింగ్ అనేది కేవలం ప్రీ-ఎస్ఐఆర్ ప్రక్రియ మాత్రమేనని, ఎన్యూమరేషన్ ఫారం పూర్తి చేయడానికే అది ఉపయోగమని, అది ఫారానికి ప్రత్యామ్నాయం కాదని అన్నారు. 2002 ఎస్ఐఆర్ జాబితాలో దేశంలోని ఎక్కడైనా ఓటు నమోదై ఉన్నట్లయితే ఆ వివరాలను ప్రస్తుతం ఇవ్వవచ్చని తెలిపారు. ముఖ్యంగా వివాహానంతరం ఇతర ప్రాంతాలకు వెళ్లిన మహిళలకు ఈ అవకాశం ఉపయోగపడుతుందని అన్నారు. 2002 ఎస్ఐఆర్ ఓటు ఆధారంగా ఆరుగురు కుటుంబ సభ్యులను అనుసంధానం చేయవచ్చని వివరించారు. డూప్లికేట్ ఓటర్లను గుర్తించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఒకే పేరు, ఇంటి పేరు, తండ్రి పేరు వంటి వివరాలతో ఉన్న డెమోగ్రాఫిక్ సిమిలర్ ఎంట్రీలను గుర్తించి, బీఎల్‌వోలు క్షేత్ర స్థాయిలో విచారణ నిర్వహించిన అనంతరం తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ తాజా సమాచారం అందిస్తున్నామని అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి సందేహానికి సమాధానం ఇవ్వబడుతుందని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలో ఇది ఎనిమిదవ ఎస్ఐఆర్ కార్యక్రమమని, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి పేర్లను తొలగించి ఓటరు జాబితాను క్లియర్ గా ఉంచేందుకు ఎస్ఐఆర్ ఉపయోగపడుతుందని వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి వివక్ష ఉండదని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారం సమర్పించని వారి పేర్లు ముసాయిదా ఓటరు జాబితాలో ఉండవని స్పష్టంచేశారు. ఫారం సమర్పించిన ఓటరు పేరును నిబంధనల ప్రకారం తొలగించబోమని వెల్లడించారు. అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి వివిధ మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమగ్రంగా సమాధానాలు ఇచ్చి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ అన్సారీ, సంబంధిత అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# శిల్పినగర్‌లో పార్కింగ్ సమస్య పరిష్కరించాలంటూ చిరు వ్యాపారుల విజ్ఞప్తి

భద్రాచలం, జూన్ 26ప్రభాత సూర్యుడు. భద్రాచలం కొందరు వ్యక్తులు ఆక్రమిస్తున్నారని ఆరోపిస్తూ ఈ మేరకు జనగం భాగ్యలక్ష్మి తహశీల్దార్‌కు వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, శిల్పినగర్ పాతి ముళ్లతీగల కంచె ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ అనుమతులు ఇచ్చినట్లు వారు చెబుతున్నారని పేర్కొన్నారు. పార్కింగ్ సౌకర్యంపై ఆధారపడి అనేక మంది చిరు ఆక్రమణకు గురైతే వ్యాపారాలపై తీవ్ర ప్రభావం నిర్మాణ సమయంలో అక్కడ నివాసం ఉన్న కుటుంబాలను విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుతం పార్కింగ్ స్థలాన్ని ఆరోపించారు. దీంతో భద్రాచలం వచ్చే భక్తులకు పార్కింగ్ వెంటనే స్పందించి సంబంధిత స్థలంపై విచారణ జరిపి,



పట్టణంలోని శిల్పినగర్ కాలనీలో ఉన్న పార్కింగ్ స్థలాన్ని తహశీల్దార్‌కు స్థానిక చిరు వ్యాపారులు ఫిర్యాదు చేశారు. లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. కాలనీలోని పార్కింగ్ స్థలంలో కొందరు వ్యక్తులు స్థంభాలు విషయమై ప్రశ్నించగా సంబంధిత అధికారులు తమకు భద్రాచలానికి వచ్చే పర్యాటకులు, యాత్రికుల వాహనాల వ్యాపారులు జీవనం సాగిస్తున్నారని, పార్కింగ్ స్థలం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కరకట్ట తరలించి ఆదర్శనగర్ కాలనీలో స్థలాలు కేటాయించిన కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని సమస్య తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. అధికారులు అక్రమంగా ఏర్పాటు చేసిన ముళ్లకంచెను తొలగించి పార్కింగ్ స్థలాన్ని పరిరక్షించాలని చిరు వ్యాపారులు కోరారు. అలాగే చిన్న వ్యాపారుల జీవనోపాధిని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సంగారెడ్డి కలెక్టరేట్ లో దిశా కమిటీ సమావేశం




జూన్ 24 ప్రభాత సూర్యుడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ రేట్ కార్యాలయంలో బుధవారం జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం నిర్వహించారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షేట్కర్ అధ్యక్షున జరిగిన సమావేశమునకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు హాజరయ్యారు. వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు సమావేశంలో కలెక్టర్ ప్రతిక్ జైన్, జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ పరితోష్ పంకజ్ తదిరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రక్షాళనకు రాజకీయ పార్టీలు సహకరించాలి: జిల్లా కలెక్టర్ అంకిత్

**నేటి (జూన్ 25) నుండి జూలై 24 వరకు బీఎల్‌వోల ఇంటింటి సర్వే అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష, అవగాహన సదస్సు**





కొత్తగూడెం జూన్ 25 ప్రభాత సూర్యుడుజిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను అత్యంత సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎస్ఐఆర్ ప్రక్రియపై నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్ఐఆర్ ప్రక్రియపై సమగ్ర అవగాహన కల్పించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికి వెళ్లినప్పుడు అనుసరించాల్సిన విధానాలు, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారా ఫారాల సమర్పణ, సాంకేతిక సమస్యల పరిష్కారం, ఎన్యుమరేషన్ ఫారాల పూర్తి విధానంపై ఆయన నిరూపణలతో వివరించారు.
నెల రోజుల పాటు క్షేత్రస్థాయి సర్వే.అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రక్షాళన విజయవంతం కావడానికి రాజకీయ పార్టీలు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే బీఎల్‌వోలు, బీఎల్ఏలు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి అధికారులకు క్షేత్రస్థాయి శిక్షణ పూర్తయిందని తెలిపారు.నెల రోజుల పాటు క్షేత్రస్థాయి సర్వే.అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రక్షాళన విజయవంతం కావడానికి రాజకీయ పార్టీలు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఇప్పటికే బీఎల్‌వోలు, బీఎల్ఏలు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి అధికారులకు క్షేత్రస్థాయి శిక్షణ పూర్తయిందని తెలిపారు.
ముఖ్యమైన షెడ్యూల్ వివరాలు,
జూన్ 25 -- జూలై 24: బీఎల్‌వోల ఇంటింటి సందర్శన, ఓటర్ల వివరాల సేకరణ. (2002 ఓటర్ల జాబితా ఆధారంగా కుటుంబ
సభ్యుల వివరాల ధృవీకరణ జరుగుతుంది).జూలై 24 -- జూలై 30: పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ. (ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్ఠంగా 1,200 మంది ఓటర్లు ఉండేలా చర్యలు).జూలై 31: ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ. (అనంతరం అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం).అక్టోబర్ 1: తుది ఓటర్ల జాబితా అధికారిక విడుదల.
పారదర్శకంగా ఓటర్ల తొలగింపు నోటీసుల తర్వాతే చర్యలువలస వెళ్లిన, మరణించిన, డూప్లికేట్ ఓటర్లను జాబితా నుంచి తొలగించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే, తప్పు సమాచారం ఉన్న సందర్భాల్లో వెంటనే పేర్లను తొలగించకుండా, ముసాయిదా జాబితా అనంతరం నోటీసులు జారీ చేసి, క్షుణ్ణంగా విచారణ జరిపిన తర్వాతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిరోజు బీఎల్‌వోలు గరిష్ఠంగా 50 ఫారాల వరకు సమర్పించే అవకాశం ఉందని, బీఎల్‌వోలు,
బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కొత్త ఓటర్లకు సువర్ణావకాశం2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసే యువత కూడా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత జాబితాలో పేరు లేని అర్హులు ఫారం--6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారిన వారు వివరాల సవరణ కోసం ఫారం--8 ఉపయోగించాలి.ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎలాంటి సందేహాలున్నా నివృత్తి కోసం టోల్ ఫ్రీ నంబర్ 1950ను సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన పలు సందేహాలను కలెక్టర్ ఓపిగ్గా నివృత్తి చేశారు.
ఈ కార్యక్రమంలో ఎన్నికల శాఖ సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, సిబ్బంది నవీన్, అశోక్ లతో పాటు బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ నుండి వెంకటేశ్వర నాయక్, అన్వర్, కాంగ్రెస్ పార్టీ నుండి లక్ష్మణ్ అగర్వాల్, సిపిఐ నుండి అన్నవరపు సత్యనారాయణ, బిజెపి నుండి రవి నాయక్ తదితర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు

# మంబాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓ అకస్మికతనికి


జూన్ 24 ప్రభాత సూర్యుడు ముమ్మడిదల మండలం మంబాపూర్ ప్రభుత్వ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి పౌలిన ఆకస్మికంగా తనిఖీ చేశారు! పాఠశాలలో విద్యార్థుల హాజరు బోధన విధానం మధ్యాహ్న భోజన నిర్వహణ పాఠశాల పరిశుభ్రతను పరిశీలించారు ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల విద్య ప్రమాణాల పెంపుపై పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.



# జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం: టీజెఎంయూ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక!

**జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సామల ప్రవీణ్, ఉదయరాఘవేంద్ర రాష్ట్ర అధ్యక్షులు ఐ. ప్రభాకర్ ఆదేశాలతో నూతన బాధ్యతల స్వీకరణ ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల సాధనే లక్ష్యంగా శంఖారావం**





కొత్తగూడెం జూన్ 25 ప్రభాత సూర్యుడుదేశంలో నాలుగవ స్తంభంగా నిలిచి, ప్రజా సమస్యలపై నిరంతరం గళమెత్తే జర్నలిస్టుల హక్కుల రక్షణే ధ్యేయంగా తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (ఒజీవీఖ - ఎన్ యుజెఐ అనుబంధ సంస్థ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. కొత్తగూడెంలోని సీపీఎం పార్టీ కార్యాలయ హాలులో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ ముగిసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐ. ప్రభాకర్ ఆదేశాల మేరకు నూతన కార్యవర్గాన్ని లాంఛనంగా ప్రకటించారు.
నూతన కార్యవర్గ ఎన్నిక
జిల్లా అధ్యక్షుడిగా సామల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా జి. ఉదయరాఘవేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా కొండా చరణ్, సహాయ కార్యదర్శిగా కత్తి బాలకృష్ణ, కోశాధికారిగా ఏఎం. కుమార్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో హాజరైన జర్నలిస్టులు నూతన కమిటీకి ఘనస్వాగతం పలికారు.

**ప్రభుత్వాల తీరుపై నిప్పులు చెరిగిన నూతన సారథులు,**

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సామల ప్రవీణ్, జి. ఉదయరాఘవేంద్రలు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టీజెఎంయూ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు మారుతున్నప్పుడల్లా జర్నలిస్టులకు తప్పుడు హామీలు ఇవ్వడం, ఆ తర్వాత వాటిని విస్మరించడం పరిపాటిగా మారింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను కేవలం ఎన్నికల హామీలకే పరిమితం చేస్తూ, ఆచరణలో చిత్తశుద్ధి చూపడం లేదని వారు తీవ్ర స్థాయిలో విమర్శించారు.
"మీడియా అకాడమీ చైర్మన్లు మారుతున్నారే తప్ప, శ్రమజీవులైన జర్నలిస్టుల బతుకులు మాత్రం 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న చందంగా మారాయి."

**వివక్ష వీడాలి.. కనీస సౌకర్యాలు కల్పించాలి**

రాష్ట్రంలో చిన్న, పెద్ద మీడియా సంస్థలనే తేడాలు లేకుండా, సంఘాల మధ్య వివక్ష చూపకుండా ప్రభుత్వం సమానత్వం పాటించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు దక్కాల్సిన హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, ఇతర కనీస సౌకర్యాలను కల్పించడంలో తాత్సారం చేయడం సరికాదన్నారు.

**సంఘం బలోపేతానికి పిలుపు**

జర్నలిజం విలువలను కాపాడుతూనే, క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి ఒక్క విలేకరికి అండగా నిలబడతామని నూతన కమిటీ హామీ ఇచ్చింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టీజేఎంయూ సంఘాన్ని మరింత బలోపేతం చేయడం ద్వారా, జర్నలిస్టుల ఐక్యతను చాటిచెప్పి పాలకుల మెడలు వంచి సమస్యలను సాధించుకుంటామని భరోసా ఇచ్చారు.

# తూంకుంట రైతులకు రూ.86 కోట్ల పరిహార చెక్కులు అందజేసిన కలెక్టర్ మను చౌదరి

**సికింద్రాబాద్--శామీర్‌పేట్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు మూడో విడత పరిహారం పంపిణీ**



మేడ్చల్ మల్కాజ్గిరి జూన్ 24 ప్రభాత సూర్యుడు: సికింద్రాబాద్ నుండి శామీర్‌పేట్ వరకు ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూములు సమకూర్చిన తూంకుంట గ్రామ రైతులకు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిహార చెక్కులను అందజేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) మాలతితో కలిసి రైతులకు రూ. 86 కోట్ల విలువైన పరిహార చెక్కులను పంపిణీ చేశారు. సికింద్రాబాద్--శామీర్‌పేట్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో భాగంగా తూంకుంట గ్రామ పరిధిలో సుమారు 24 ఎకరాల భూమిని సేకరించగా, భూములు ఇచ్చిన రైతులకు మూడో విడతగా ఈ పరిహారం అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. భూసేకరణ ప్రక్రియలో సహకరించిన రైతులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన అర్హులైన రైతులకు కూడా త్వరలోనే పరిహార చెక్కులు అందజేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, రైతుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ పారదర్శకంగా పరిహారం చెల్లించే ప్రక్రియ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

# బోనకల్ మండలంలో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ఖమ్మం, జూన్ 24 ప్రభాత సూర్యుడు మధిర నియోజకవర్గం బోనకల్ మండలంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బోనకల్ మండలం చిరునోముల గ్రామంలో చిరునోముల నుండి వత్సవాయి ఆర్ అండ్ బి రోడ్ వరకు రూ. 320 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్, ముష్టికుంట గ్రామంలో ముష్టికుంట ఎస్సి కాలనీలో రూ. 73 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్, డ్రెయిన్ల నిర్మాణ పనులకు, ముష్టికుంట నుండి నాగులవంచ-చొప్పకట్లపాలెం పీఆర్ రోడ్ వరకు రూ. 475 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్ నిర్మాణ పనులకు, ముష్టికుంట నుండి గార్లపాడు వరకు రూ. 550 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్ నిర్మాణ పనులకు, బోనకల్ ఆర్ అండ్ బి రోడ్ నుండి చిరునోముల వరకు రూ. 330 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, మధిర ప్రాంతంలో అన్ని గ్రామాల్లో మౌళిక వసతుల కల్పన, అభివృద్ధే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ, పట్టణాల అభివృద్ధి ప్రభుత్వానికి ప్రాధాన్యమని, ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు, మౌళిక సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు సులభ రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. బుధవారం చేపట్టిన గ్రామీణ రహదారి పనులకు సుమారు రూ. 17 కోట్ల 48 లక్షలు పైగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయిన తర్వాత రైతులు, విద్యార్థులు, సాధారణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ ఎస్ఈ యాకూబ్, పీఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ వాణిశ్రీ, డిపిఓ రాంబాబు, మండల తహసీల్దార్, ఎంపిడిఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# సీఎం సభను విజయవంతం చేయాలి.


**జన సమీకరణ కొరకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సూచన.**

సింగరేణి /వైరా జూన్ 24 ప్రభాత సూర్యుడుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 30వ తేదీన మధిరాల భారీ బహిరంగ సభకు హాజరుకానున్నట్లు తెలిపారు. భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోటకూరి రాంబాబు, సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ కు జన సమీకరణ అంశాలపై పలు సూచనలు చేశారు. సింగరేణి మండలం నుంచి భారీ జన సమీకరణతో తరలి రావాలని ఈ సభకు అధికంగా రైతులు కదిలి రావాలని కోరారు. ఈ సభ నుండి రైతు భరోస నిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి విడుదల చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకత్వం, గ్రామ నాయకత్వం పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.






# కయాదు లోహార్ విరామం వెనుక అసలు కారణం అదా?



థియేటర్ ఆర్ట్స్ –నటనలో అత్యుత్తమ శిక్షణ ఇచ్చే న్యూయార్క్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరడం ద్వారా కెరీర్‌కు బలమైన పునాదిని వేసుకుంటోంది. టాలెంటెడ్ నటి కయాదు లోహర్ సోషల్ మీడియాకు... షూటింగులకు కాస్త విరామం ఇవ్వడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఆమె ఎందుకు అకస్మాత్తుగా మాయమైపోయింది? దీని వెనుక ఉన్న కారణం ఏంటనే దానిపై అభిమానుల్లో ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ విరామం వెనుక ఉన్న అసలు కారణం తాజాగా బయటకొచ్చింది. అమ్మడు సినిమాలకు దూరం కావాలనో? లేక కెరీర్ పరంగా వెనకడుగు వేయాలనో గ్యాప్ తీసు కోలేదు. భవిష్యత్తును మరింత అద్భుతంగా తీర్చిదిద్దుకోవాలనే బలమైన సంకల్పంతోనే కయాదు బ్రేక్ తీసుకున్నట్లు తెలుస్తోంది. నటనలో మరింత నైపుణ్యం సాధించేందుకు కయాదు లోహర్ అమెరికాలోని న్యూయార్క్ యాక్టింగ్ కోర్సులో శిక్షణ తీసుకోబోతోందని తెలిసింది. యాక్టింగ్ కి సంబంధించి అడ్వాన్స్ కోర్సులు చేయాలనే ఉద్దేశంతోనే అమ్మడిలా గ్యాప్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. సోషల్ మీడియాకు తాత్కాలికంగా సెలవు ప్రకటించడానికి అసలు కారణం ఇదేనని తెలుస్తోంది. నేటి తరం సినిమా పరిశ్రమలో కేవలం గ్లామర్ మాత్రమే సరిపోదు. వైవిధ్యమైన పాత్రలను పోషించగలిగే నటన చాతుర్యం కూడా ఎంతో ముఖ్యం. కయాదు లోహర్ పరిధిని మరింత పెంచుకోవాలని.. అంతర్జాతీయ స్థాయి నటనారీతులను నేర్చుకోవాలని భావించింది. థియేటర్ ఆర్ట్స్ –నటనలో అత్యుత్తమ శిక్షణ ఇచ్చే న్యూయార్క్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరడం ద్వారా కెరీర్‌కు బలమైన పునాదిని వేసుకుంటోంది.

# ఇండస్ట్రీని వెంటాడుతున్న పోలికల భయం!




ఇక్కడే మరో ఆసక్తికర అంశం కనిపిస్తోంది. గతంలో ఇలాంటి డిస్కషన్స్ సినిమా రిలీజయ్యాక మొదలయ్యేవి. ఇప్పుడు మాత్రం షూటింగ్ దశలోనే ప్రాజెక్టులు ట్రెండింగ్‌లోకి వస్తున్నాయి. సినీ పరిశ్రమలో ఒకప్పుడు కథ కాపీ వివాదాలే ఎక్కువగా చర్చకు వచ్చేవి. ఇప్పుడు పరిస్థితి మారింది. పూర్తి కథ ఒకటే కాకపోయినా, ఒక యాక్షన్ బ్లాక్, ఒక కీలక సెట్‌పీస్ లేదా ఒక ఎమోషనల్ ట్రాక్‌లో పోలికలు కనిపించినా సరిపోతుంది. సోషల్ మీడియాలో వెంటనే పోలికల చర్చ మొదలవుతోంది. దీంతో ఇటీవల కాలంలో డైరెక్టర్లు, నిర్మాతలు కథ కంటే ఆడియన్స్ రియాక్షన్‌ను ముందుగానే అంచనా వేసే ప్రయత్నంలో ఎక్కువ సమయం కేటాయిస్తున్నారనే అభిప్రాయం ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. ప్రస్తుతం ఒక యాక్షన్ సినిమాకు సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం కూడా ఇదే అంశాన్ని మరోసారి హాట్ టాపిక్‌గా మార్చింది. రీసెంట్ గా రిలీజై మంచి రెస్పాన్స్ అందుకున్న ఓ సినిమాతో, నిర్మాణంలో ఉన్న మరో భారీ ప్రాజెక్ట్‌లోని కొన్ని యాక్షన్ ఎపిసోడ్స్‌కు పోలికలు ఉన్నాయంటూ ఎక్స్ వేదికగా అనేక పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. ఈ విషయంలో అఫీషియల్ గా ఎలాంటి క్లారిటీ లేకపోయినా, ఈ డిస్కషన్ మాత్రం అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది.నిజానికి ఒకే తరహా ఆలోచనలు ఇద్దరు రచయితలకు రావడం కొత్త విషయమేమీ కాదు. ఫ్యామిలీని రక్షించే హీరో, ఇంట్లో జరిగే యాక్షన్ సీన్స్, విలన్ గ్యాంగ్‌తో పోరాటం వంటి అంశాలు ప్రపంచవ్యాప్తంగా వందలాది సినిమాల్లో కనిపించాయి. అయితే ప్రస్తుతం సమస్య కథలోని పోలిక కంటే, ప్రేక్షకులు దాన్ని ఎలా స్వీకరిస్తారనేదే. ఎందుకంటే సోషల్ మీడియా యుగంలో ఒక చిన్న పోలిక కూడా పెద్ద చర్చగా మారిపోతోంది. ఇక్కడే మరో ఆసక్తికర అంశం కనిపిస్తోంది. గతంలో ఇలాంటి డిస్కషన్స్ సినిమా రిలీజయ్యాక మొదలయ్యేవి. ఇప్పుడు మాత్రం షూటింగ్ దశలోనే ప్రాజెక్టులు ట్రెండింగ్‌లోకి వస్తున్నాయి. ఒక రూమర్ వైరల్ కావడం, దానిపై ఫ్యాన్ గ్రూప్స్ వాదోపవాదాలు మొదలుపెట్టడం, యూట్యూబ్ విశ్లేషణలు రావడం, చివరకు అది మెయిన్ డిస్కషన్ గా మారడం చాలా వేగంగా జరుగుతోంది. ఫలితంగా అసలు విషయం ఏంటో తెలియకముందే ఒక సినిమా గురించి ఆడియన్స్ లో ఒక అభిప్రాయం ఏర్పడే ప్రమాదం ఉంది. ప్రస్తుతం డైరెక్టర్లు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ కొత్త కథ రాయడం కాదని, ఇప్పటికే వచ్చిన సినిమాలతో పోలికలు రాకుండా చూడటమే అసలైన సవాల్ అని ఇండస్ట్రీకి చెందిన కొందరు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా భారీ బడ్జెట్ ప్రాజెక్టుల విషయంలో ప్రతి సన్నివేశాన్ని పలుమార్లు పరిశీలించే పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ఏదైనా సీన్ ఇప్పటికే మరో సినిమాలో ఆడియన్స్ కు గుర్తుండిపోయేలా ఉంటే, దాన్ని మార్చే ఆలోచన కూడా జరుగుతోందని టాక్. అయితే సోషల్ మీడియాలో వినిపించే ప్రతి ప్రచారం నిజమని భావించడం కూడా సరైంది కాదు. చాలాసార్లు ట్రైలర్ లేదా పూర్తి సినిమా రిలీజైన తర్వాతే అసలు విషయం బయటపడుతుంది. అయినప్పటికీ ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పుడు ఇండస్ట్రీలో కథల కంటే పోలికల భయం పెద్ద చర్చగా మారింది. ఆ భయాన్ని మరింత పెంచుతున్నది సోషల్ మీడియా లో వచ్చే గాసిప్పే.

# ఒకే ఒక్క ఫోటోతో బ్రేకప్ రూమర్స్‌కు చెక్ పెట్టిన త్రిష



ఈ బ్రేకప్ ప్రచారం పీక్స్ కు వెళ్లిన టైమ్ లో త్రిష సడెన్ గా ఒక సర్ ప్రైజ్ ఇచ్చింది. ఏకంగా విజయ్ తో కలిసి కేక్ కట్ చేస్తున్న ఒక ఫోటోను ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విజయ్, స్టార్ హీరోయిన్ త్రిషల పేర్లు గత కొంతకాలంగా సోషల్ మీడియాలో రెగ్యులర్ గా వినిపిస్తూనే ఉన్నాయి. వెండితెరపై అద్భుతమైన ట్రాక్ రికార్డ్ ఉన్న ఈ హిట్ పెయిర్, ఇప్పుడు రియల్ లైఫ్ లోనూ హాట్ టాపిక్ గా మారారు. వీళ్ల చుట్టూ తిరుగుతున్న రూమర్స్ కు త్రిష లేటెస్ట్ గా ఒక పోస్ట్ మరింత హీట్ పెంచింది. జూన్ 22న విజయ్ తన 52వ పుట్టినరోజు జరుపుకున్నాడు. ప్రతి ఏడాదీ అతనికి విష్ చేస్తూ పోస్ట్ పెట్టే త్రిష, ఈసారి ఉదయం నుంచి సైలెంట్ గా ఉండటంతో నెట్టింట రకరకాల వార్తలు మొదలయ్యాయి. వీళ్లిద్దరి మధ్య గొడవ జరిగిందని, బ్రేకప్ అయిపోయిందని సోషల్ మీడియాలో గుసగుసలు వినిపించాయి. దానికి తోడు త్రిష ఇన్ స్టాగ్రామ్ లో విజయ్ ను అన్ ఫాలో చేసిందంటూ ప్రచారం చేశారు. ఈ బ్రేకప్ ప్రచారం పీక్స్ కు వెళ్లిన టైమ్ లో త్రిష సడెన్ గా ఒక సర్ ప్రైజ్ ఇచ్చింది. ఏకంగా విజయ్ తో కలిసి కేక్ కట్ చేస్తున్న ఒక ఫోటోను ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసింది. ముందున్న కేక్స్ చూస్తూ ఇద్దరూ నవ్వుకుంటూ కనిపించారు. ఈ పిక్ కు "నా జీవితంలో ప్రతి దానికి అర్థం చెప్పే వ్యక్తికి హ్యాపీ బర్త్ డే" అంటూ త్రిష స్పెషల్ క్యాప్షన్ జత చేసింది. కాస్త లేట్ గా విషెస్ చెప్పినా ఈ పోస్ట్ తో రోజంతా జరిగిన ప్రచారానికి త్రిష గట్టి కౌంటర్ ఇచ్చినట్లు అయింది.బ్రేకప్ అంటూ వచ్చిన రూమర్స్ కు స్టేట్మెంట్స్ ఇవ్వకుండా కేవలం ఒకే ఒక్క ఫోటోతో ఫుల్ స్టాప్ పెట్టేసింది. ఈ పిక్ పోస్ట్ చేసిన కొద్ది నిమిషాల్లోనే వైరల్ గా మారి ఫ్యాన్స్ లో మంచి జోష్ నింపింది. విజయ్ డివోర్స్ వ్యవహారం బయటకు వచ్చినప్పటి నుంచి త్రిష పేరు కూడా ఇంటర్నెట్ లో ప్రధానంగా వినిపిస్తోంది. ఈ రూమర్స్ ను పట్టించుకోకుండా ఇటీవల విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమానికి త్రిష హాజరైంది. అలాగే అజిత్ వాళ్ల అమ్మగారు చనిపోయినప్పుడు కూడా ఇద్దరూ కలిసి పరామర్శించడానికి వెళ్లడం వీళ్ల బంధం గురించి జనాల్లో ఆసక్తిని పెంచింది. తమ రిలేషన్ షిప్ మీద సోషల్ మీడియాలో ఎన్ని వార్తలు వస్తున్నా ఈ ఇద్దరూ ఎప్పుడూ అధికారికంగా స్పందించలేదు. తమ పర్సనల్ లైఫ్ విషయాలను చాలా సైలెంట్ గా హ్యాండిల్ చేస్తున్నారు. ఏదేమైనా పుట్టినరోజు నాడు రూమర్స్ కు చెక్ పెడుతూ త్రిష స్వయంగా పెట్టిన ఈ లేటెస్ట్ పోస్ట్ మాత్రం నెట్టింట వైరల్ అవుతోంది.

# 'ఆదర్శకుటుంబం'లో కన్నడ హీరో ?





విక్టరీ వెంకటేశ్ హీరోగా స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న ఆదర్శకుటుంబం చిత్రం పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమా అప్ డేట్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వినిపిస్తున్న రూమర్ ప్రకారం.. ఈ సినిమాలో ఓ సీనియర్ హీరో గెస్ట్ రోల్ లో నటించనున్నట్లు తెలుస్తోంది. ఫ్లాష్ బ్యాక్ లో వచ్చే సీన్స్ లో ఈ పాత్ర చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుందని.. ఈ పాత్రలో కన్నడ హీరో సుదీప్ నటిస్తాడని టాక్ నడుస్తోంది. మరి ఈ వార్తలో ఎంత వాస్తవం ఉందో చూడాలి. అన్నట్టు ఈ సినిమాలో ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్ తో పాటు ఫుల్ కామెడీ సీక్వెన్స్ కూడా ఉంటాయని తెలుస్తోంది.ఇక నాణ్యత విషయంలో త్రివిక్రమ్ ఎక్కడా రాజీ పడటం లేదు. అనుకున్న సమయానికే సినిమాను పూర్తి చేసి అందించాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకుంది. అన్నట్టు త్రివిక్రమ్, వెంకటేశ్ నటించిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' తదితర చిత్రాలకు రచయితగా పని చేశారు. ఈ కాంబినేషన్‌లో మూవీని ప్రకటించినప్పటి నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. కాగా నిర్మాణ సంస్థ హారికా అండ్ హాసిని క్రియేషన్స్ ఈ సినిమాను భారీ స్థాయిలో నిర్మించబోతుంది. మరి ఈ సినిమా ఏ స్థాయిలో విజయాన్ని సాధిస్తుందో చూడాలి.

# వెంకీ - కళ్యాణ్ రామ్ లుక్స్ పై కేజీ రూమర్ ?




విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్‌రామ్ కాంబినేషన్‌లో అనిల్ రావిపూడి తెరక్కిస్తున్న సినిమా ఈ నెల 22 నుండి షూటింగ్ ప్రారంభించిన విషయం తెలిసిందే. ఐతే, ఈ సినిమా సెకండ్ హాఫ్ లో వచ్చే ఫ్లాష్ బ్యాక్ కోసం వెంకటేష్ సరికొత్త లుక్ లో కనిపించబోతున్నాడు. ముఖ్యంగా హెయిర్ స్టైల్‌తో పాటు వెంకీ డ్రెసింగ్ స్టైల్ కూడా మారుస్తున్నారట. మొత్తానికి అల్ట్రా స్టైలిష్ లుక్‌లో వెంకీ కనిపిస్తారని.. ఈ లుక్ కి పూర్తి భిన్నంగా కళ్యాణ్ రామ్ లుక్ ఉంటుందని తెలుస్తోంది. పైగా ఈ సినిమాలో కామెడీ ఎలిమెంట్స్ తో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ప్రధానంగా ఉంటాయని తెలుస్తోంది. స్టోరీ కూడా ప్రత్యేకంగా ఉంటుందట. ఇక నవంబర్ లోపు ఈ సినిమా షూట్ పూర్తి చేయాలని దర్శకుడు ప్లాన్ చేస్తున్నాడు. అన్నట్టు ఈ చిత్రంలో కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిన్స్ గా నటిస్తున్నారు.

# పర్పుల్ డ్రెస్‌లో సెల్ఫీలతో హీటెక్కిస్తున్న జాన్వీ..




కొత్త అబ్సెషన్ అదేనట! లేటెస్ట్ ఫోటోషూట్‌లో జాన్వీ కపూర్ డీప్ లైలాక్ పర్పుల్ కలర్ రఫుల్-ట్రిమ్డ్ డ్రెస్‌లో దేవకన్యలా కనిపిస్తోంది.గ్లామర్ బ్యూటీ జాన్వీ కపూర్ సోషల్ మీడియాలో పెట్టే ప్రతి పోస్ట్ క్షణాల్లో వైరల్ అవుతుంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కొన్ని క్యాండిడ్, మిర్రర్ సెల్ఫీలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. గ్లోబల్ ఫ్యాషన్ బ్రాండ్ 'జారా' కి చెందిన పర్పుల్ రఫుల్ డ్రెస్‌లో మెరిసిపోతూ.. "నేను, నా సెల్ఫీలు.. నా కొత్త అబ్సెషన్" అంటూ పెట్టిన ఈ పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఆ క్యూట్ అండ్ హాట్ లుక్స్ విశేషాలు ఇప్పుడు చూద్దాం.. పర్పుల్ లుక్‌లో అదిరిపోయిన జాన్వీ: లేటెస్ట్ ఫోటోషూట్‌లో జాన్వీ కపూర్ డీప్ లైలాక్ పర్పుల్ కలర్ రఫుల్-ట్రిమ్డ్ డ్రెస్‌లో దేవకన్యలా కనిపిస్తోంది. అసిమెట్రికల్ మిడి డిజైన్, వి-నెక్ లైన్, షీర్ ఫ్యాబ్రిక్‌తో ఉన్న ఈ స్లీవ్‌లెస్ డ్రెస్ ఆమె గ్లామర్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లింది.ఇక అద్దం ముందు నిలబడి చేతిలో వైట్ స్మార్ట్‌ఫోన్ పట్టుకుని, మెరిసే నవ్వుతో ఆమె ఇచ్చిన క్యాండిడ్ పోజులు ఫ్యాన్స్‌కు నిద్రలేకుండా చేస్తున్నాయి. ఇక ఈ లుక్‌కు మ్యాచింగ్‌గా చేతికి బ్రాస్‌లెట్స్, పక్కన ఒక పెద్ద టాన్ టోట్ బ్యాగ్‌ను యాక్సెసరీస్‌గా స్టైల్ చేసింది. టాలీవుడ్‌లో బ్యాక్ టు బ్యాక్ హిట్స్: ఇటీవలే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన నటించిన 'పెద్ది' సినిమాతో జాన్వీ కపూర్ తెలుగులో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఇక బుచ్చిబాబు సానా డైరెక్ట్ చేసిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ. 400 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి భారీ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాలో జాన్వీ నటనకు, గ్లామర్‌కు తెలుగు ఆడియన్స్ ఫిదా అయిపోయారు. భవిష్యత్తులో ఎన్టీఆర్ సరసన 'దేవర: పార్ట్ 2' లో కూడా ఈమె సందడి చేయబోతోంది. బాలీవుడ్‌లోనూ ఫుల్ బిజీ: కేవలం సౌత్ మాత్రమే కాదు, అటు నార్త్‌లోనూ జాన్వీ చేతి నిండా క్రేజీ ప్రాజెక్టులతో దూసుకుపోతోంది. ప్రస్తుతం టైగర్ ష్రాఫ్ సరసన 'లగ్ జా గలే' సినిమాలో నటిస్తోంది. ఇక వీటితో పాటు 'పరమ్ సుందరి', 'హోమ్‌బౌండ్', మరియు వరుణ్ ధావన్‌తో కలిసి 'సన్నీ సంస్కారీ కీ తులసి కుమారి' వంటి హై-ప్రొఫైల్ చిత్రాల్లో నటిస్తూ 2026-2027 లో బిగ్గెస్ట్ లైనప్‌ను సెట్ చేసుకుంది. గ్లామర్ పరంగానే కాకుండా నటిగా కూడా జాన్వీ కపూర్ రోజురోజుకూ తన వర్సటాలిటీని నిరూపించుకుంటూ ఇండియన్ సినిమా పరిశ్రమలో తనకంటూ ఒక స్ట్రాంగ్ బ్రాండ్‌ను క్రియేట్ చేసుకుంటోంది. ఇక ప్రస్తుతం ఆమె షేర్ చేసిన ఈ పర్పుల్ డ్రెస్ సెల్ఫీలు ట్రెండింగ్‌లో ఉన్నాయి. మరి ఈ బ్యూటీ మరిన్ని తెలుగు సినిమాలకు సైన్ చేసి టాలీవుడ్ ప్రేక్షకులను ఎప్పుడు అలరిస్తుందో చూడాలి.

Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555